# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన** **తేది: 18-01-2016**

ఎన్టీపీసీ, సింగరేణి కాలరీస్ తో తెలంగాణ ట్రాన్స్ కో సోమవారం విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకుంది. ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు సమక్షంలో ట్రాన్స్ కో సిఎండి డి. ప్రభాకర్ రావు, ఎన్టీపీసీ జనరల్ మేనేజర్లు సివి ఆనంద్, ఎస్.కె. ఖర్, అడిషనల్ జనరల్ మేనేజర్ కె. సుదర్శన్ లు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. రామగుండంలోని ఎన్టీపీసీ ప్లాంటు నుంచి 1600 మెగావాట్ల విద్యుత్ ను టిఎస్ఎన్పిడిసిఎల్, టిఎస్ఎస్పిడిసిఎల్ కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదిరింది. సెంట్రల్ ఇఆర్సి సిఫారసులప్రకారం రేటు చెల్లించి విద్యుత్ కొనుగోలు చేయడానికి అంగీకారం కుదిరింది.

సింగరేణి కాలరీస్ జైపూర్ ప్లాంటు నుంచి 1200 మెగావాట్ల విద్యుత్ కొనుగోలు కోసం ట్రాన్స్ కో సిఎండి ప్రభాకర్ రావు, సింగరేణి సిఎండి ఎన్. శ్రీధర్ లు ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నాటికే 1200 మెగావాట్ల విద్యుత్ అందించడానికి సింగరేణి సిద్ధపడింది. తెలంగాణ రాష్ట్ర ఇఆర్సి సిఫారసులకు అనుగుణంగా రేటు చెల్లించి విద్యుత్ కొనుగోలు చేయడానికి టిఎస్ఎన్పిడిసిఎల్, టిఎస్ఎస్పిడిసిఎల్ అంగీకరించాయి.
ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి, కార్యదర్శి అరవింద్ కుమార్, ఎన్పిడిసిఎల్ సిఎండి వెంకటనారాయణ, ఎస్పిడిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి, ఎంపి వినోద్ కుమార్, సింగరేణి డైరెక్టర్ బి. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**సిపిఆర్ఓ టు సిఎం**